దరఖాస్తుల ఆహ్వానం

శ్రీరాంపూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : శ్రీరాంపూర్‌లోని ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్)లో రెండవ విడతలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ టి. సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐలో కోపా, మెకానిక్ డీజిల్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్ విభాగాలలో ఖాళీలున్నాయని, ఏటీసీలో సీఎన్‌సీ మెషినంగ్ టెక్నీషియన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రొబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్‌ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మాన్‌ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, మెకానిక్, ఎలక్ట్రిక్ వెహికిల్, వర్చువల్ అనాలసిస్ అండ్ డిజైనర్ ఎఫ్ అండ్ ఎం కోర్సుల్లో ఖాళీలున్నాయన్నారు. ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు ఐటీఐలో హాజరు కావాలని సూచించారు. దరఖాస్తు చేసే సమయంలోనే అన్ని వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, మళ్లీ దిద్దు బాటుకు అవకాశం లేదని, అభ్యర్థులు గమనించాలని కోరారు.

విదేశీ విద్యా పథకానికి..

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : 2025-26 విద్యా సంవత్సరానికి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కోసం అర్హులైన షెడ్యూల్డు కులముల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్‌కులముల అభివృద్ధి సంచాలకులు దుర్గా ప్రసాద్‌ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారికి రూ. 20 లక్షల ఉపకార వేతనం అందుతుందన్నారు. ఆగస్టు 31లోగా తెలంగాణ.ఈపాస్.సీజీజీ.జీవోవి.ఇన్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలి
● జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్ 7

బకాయిల కోసం ఎదురు చూపులు

- ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో ప్రైవేటు కళాశాలలపై ఆర్థిక భారం
- అప్పుల్లో కూరుకుపోతున్న యాజమాన్యాలు
- మూడేళ్లుగా విడుదల కాని నిధులు
- జిల్లాలో కోట్లాది రూపాయలు పెండింగ్



మంచిర్యాల, జూలై24 (ఆంధ్రజ్యోతి): గుర్తింపు పొందిన ప్రైవేటు కళాశాలలను నడపలేక వాటి యజమానులు చేతులెత్తేశారు. ఇంతకాలం ఏదో రకంగా లాక్కొచ్చినప్పటికీ.. ఇక మీదట ఆ పరిస్థితి కానరావడం లేదు. ప్రభుత్వాలు ఫీజురీయంబర్స్‌మెంట్‌తో పాటు, ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడమే దీనికి కారణంగా నిలుస్తోంది. ప్రభుత్వం అందజేసే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పైనే ఆధారపడి ప్రైవేటుకాలేజీల యాజమాన్యాలు అర్హతగల విద్యార్థులకు ఉచిత విద్యాబోధన అందిస్తున్నాయి. ఇందుకుగాను బోధనకు అయ్యే ఖర్చులన్నీ యాజమాన్యాలు అప్పో, సప్పోచేసి భరిస్తున్నాయి. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేస్తే తాముచేసిన అప్పులతోపాటు తమ ఖర్చులకూ ఇబ్బందులు ఉండవని భావిస్తూ ఏళ్లతరబడి వేచి చూస్తున్నాయి. మూడేళ్లుగా ప్రభుత్వాలు ఫీజురీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాలను విడుదల చేయకపోవడం, కళాశాలల నిర్వహణ తలకుమించిన భారం కావడంతో కళాశాలలమనుగడ కష్టసాధ్యంగా మారింది.

రూ. 30 కోట్ల మేర బకాయిలు...

జిల్లాలో 2021-22 నుంచి 2024-25 వరకు మూడు సంవత్సరాల్లో ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ విద్యార్థులు మొత్తం 20 వేల వరకు ఉండగా, ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకార వేతనాలు కలిపి రూ. 30 కోట్ల వరకు బకాయిలు పేరుకుపోయాయి. బీసీ సంక్షేమ శాఖలో ఎంటీఎఫ్ (స్టూడెంట్ మెయింటనెన్స్) రూ. 3.50 కోట్ల బకాయిలు ఉండగా, ఆర్టీఎఫ్ (ఫీజు రీయింబర్స్ మెంట్) రూ. 20.50 కోట్లు పెండింగులో ఉన్నాయి. ఈ బకా యిలు ఇలా ఉండగానే కొత్తగా చేరుతున్న విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేసుకుంటున్నారు. అలాగే ఈబీసీ డి పార్టుమెంట్ ఆర్టీఎఫ్ రూ. 2.50 కోట్లు బకాయిలు ఉం డగా, మైనారిటీ కేటగిరీ కింద ఎంటీఎఫ్ రూ. 1.30 కో ట్లు, ఆర్టీఎఫ్ రూ. 3.90 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఎస్సీ సంక్షేమశాఖలో ఎంటీఎఫ్ రూ. 2.20 కోట్లు ఉం డగా, ఆర్టీఎఫ్ రనూ. 3.70 కోట్ల బకాయిలు ఉన్నాయి. అలాగే ఎస్టీ సంక్షేమశాఖ ద్వారా 5.85 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. మొత్తం బకాయిల్లో దాదాపు రూ. 15కోట్లకు ప్రొసీడింగ్స్‌తోపాటు 10నెలల క్రితం టోకెన్ నెంబర్లు ఇచ్చినప్పటికీ ట్రెజరీల్లో పెండింగులో ఉన్నట్లు చూపిస్తుండటం గమనార్హం. అవి విద్యార్థుల ఖాతాల్లో జమ కాకపోవడంతో పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడేఅన్న చందంగా తయారైంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 22శాతం పెండింగులోఉండగా, 2022-23లో 30శాతం, 2023-24లో 60 శాతం, 2024 -25లో వందశాతం బకాయిలు ఉన్నాయి.

కంటి తుడుపు చర్యగా నిధులు విడుదల...

గత బీఆర్ఎస్ హయాం నుంచే మొదలైన రీయింబర్స్‌మెంట్ బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ విడుదల కావడం లేదు. దీంతో అధ్యాపకుల వేతనాలు చెల్లించి, కళాశాలలు నడిపించడం కష్టంగా మారిందని ప్రైవేట్ యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా యి. బస్సులు నడపాల్సి రావడంతో నిత్యం మెయింట నెన్స్ కింద ఖర్చులు వేలల్లో భరించాల్సి వస్తుందని ఆ వేదన చెందుతున్నాయి. ఇదిలా ఉండగా మొన్నటి ఎ మ్మెల్సీ ఎన్నికల..

(తరువాయి 7లో)

ప్రభుత్వం స్పందించాలి...

పభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకార వేత నాలు విడుదల విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరంఉంది. ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకారవేతనాలు విడుదల చేయడం ద్వారా కళాశాలలను కాపాడాలి. కళాశాలలు మూసి వేతకు గురైతే పేద, మధ్యతరగతి విద్యార్థులు నష్టపోవడంతోపాటు వాటిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారంతా ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉంది.

- నర్సయ్య, తెలంగాణ ప్రైవేటు డిగ్రీ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి..

● జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్‌రాజ్



నెన్నెల పీహెచ్‌సీలో అటెండెన్స్ రిజిష్టరు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్

నెన్నెల, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్‌రాజ్ ఆదేశించారు. విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఎంహెచ్‌వో గురువారం స్థానిక పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో ఒక ఏఎన్ఎం, మరో ఇద్దరు నాన్‌క్లినికల్ సిబ్బంది మాత్రమే విధుల్లో ఉన్నారు. మిగతా వారు సమయ పాలన ఎందుకు పాటిండం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామాల్లో క్లోరినేషన్, పారి శుధ్య పనులు చేయిం చాలన్నారు. ఆయన వెంట మాస్‌మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వెంకటసాయి ఉన్నారు.

ప్రతీ విద్యార్థి పోటీతత్వంతో చదువుకోవాలి



దండేపల్లి పాఠశాలోని పదో తరగతి విద్యార్థులకు బ్యాగులు అందజేసిన రఘునాథ్

దండేపల్లి జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి పోటీతత్వంతో చదువుకుంటే మంచి భవిష్యతు ఉంటుందని వెరబెల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రఘనాథ్ వెరబెల్లి అన్నారు. గురువారం దండేపల్లి మండలం తాళ్లపేట, పాత మామిడిపల్లి, దండేపల్లి, రెబ్బనపల్లి, కోర్విచెల్మ ప్రభుత్వపాఠశాలలో 10వతరగతి విద్యార్థులకు వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ కిట్లు జామెట్రి బాక్స్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పీఎంమోదీనిధులతో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ లా విద్యా సంస్థలను ఏర్పాటు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూనే పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు అందించాలి

కోటపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు అందించాలని మండలంలోని సిర్సా గ్రామస్థులు కోరారు. గురువారం ఈ గ్రామా నికి వెళ్లిన ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డిని గ్రామస్థులు అడ్డుకున్నారు. మొదటి విడత కింద ఈ గ్రామానికి 27 ఇళ్లు మంజూరు కాగా పలువురు అనర్హు లకు ఇళ్లు మంజూరు చేశారంటూ గ్రామస్థులు మంత్రి వివేక్ వెంకటస్వా మి దృష్టికి తీసుకువెళ్లడంతో సంబంధిత ప్రొసీడింగ్స్ నిలిపివేస్తూ రీ వెరిఫికేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో గురువారం ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి గ్రామానికి వెళ్లగా గ్రామస్థులంతా అడ్డు తగిలారు. ఎంపికలో అవకతవకలపై చెప్పినప్పటికీ అధికారులు చేతులు దులిపివేసుకునే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్థులు మండిపడ్డారు. ఇందిరమ్మ గ్రామ కమిటీ చైర్మన్‌కు సైతం తెలియకుండా అధికార పార్టీ నాయకులే లబ్దిదారుల ఎంపిక చేపట్టారని ఆరోపించారు. దీంతో ఎంపీడీవో చేసేదేంలేక పలువురి గుడిసెలను పరిశీలించారు. దీనిపై మంత్రికి నివేదిక ఇస్తామని ఆయన ఆదేశాల మేరకు నడుస్తామని తిరిగివెళ్లిపోయారు.

ప్రజలకు వాస్తవాలను వెలువరించాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛను సద్వినియోగపర్చుకుని ప్రజలకు ఉపయోగపడేలా వాస్తవాలను తెలియజేయాలని కలెక్టర్ కుమార్‌దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో పాత్రి కేయ రంగానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా మీడియా కీలకపాత్ర పోషిస్తుందన్నారు. కానీ జిల్లాలో కొంతమంది పాత్రికేయులు అవాస్తవ వార్తకథనాలను ప్రచరిస్తూ వ్యాపార, వాణిజయ్య సంస్థల్లో,ప్రభుత్వ కార్యాలయాల్లో వ్యక్తిగత బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చిందన్నారు. పాత్రికేయులు వారు ప్రచురించే విషయాలపై పూర్తి నిజనిర్ధారణ చేసుకోవాలని తెలిపారు.

భోజనంలో మెనూ పాటించాలి 6
● ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే

లయన్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

నస్పూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : సీసీసీ-శ్రీరాంపూర్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం నస్పూర్‌లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సమావేశం ప్రకటించారు. అధ్యక్షుడిగా రేగుంట చంద్రశేఖర్, కార్యదర్శిగా సూరపనేని శ్రీనివాసరావు, కోశాధికారిగా భీంరెడ్డి రవీందర్ రెడ్డిలతో కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు చంద్రశేఖర్‌ను పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇన్స్టాలేషన్ ఆఫీసర్ నడిపెల్లి వెంకటే శ్వర్‌రావు, లయన్స్ సభ్యులు మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, డాక్టర్ సుగుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా బోనాల జాతర

దండేపల్లి జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఆషాఢమాస బోనాల సంద ర్భంగా విద్యాసంస్థలో ఆధ్యాత్మిక వెల్లివిరిసింది. ఆషాఢమాస ప్రత్యేకతను చాటిచెప్పెందుకు గురువారం గుడిరేవు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వైభవంగా బోనాల జాతర వేడుకలను నిర్వహించారు. పోతరాజు విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోలిశెట్టి బుచ్చన్న, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ స్వరూప, విద్యావలంటరీ వైష్ణవి, అంగన్‌వాడీ టీచర్ల లక్ష్మి, విద్యార్థులు ఉన్నారు.

'రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో పెట్టాలి'

లక్షెట్టిపేట జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఫొటో పెట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రాఘనాథ్ వెరబెల్లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం లక్షెట్టిపేటలో బీజేపీ మండలస్థాయి ఎన్నికల వర్క్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధనాలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి హేమంత్‌రెడ్డి, నాయకులు ముత్తె సత్తయ్య, గుండా ప్రభాకర్, బొప్పు కిషన్, కారుకూరి మధుకర్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నెన్నెల, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలనికోరుతూ తహసిల్దార్‌జ్యోతికి ఉపాధ్యాయ సం ఘాలపోరాట సమితి (యూఎస్‌పీసీ) నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలన్నారు. కమిటీ నాయకులు చక్రపాణి, రవికుమార్, విష్ణువర్ధన్, పర్వతాలు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయం తనిఖీ

నెన్నెల, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిషత్ సీఈవో గణపతి గురువారం మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. అధికారులు, సిబ్బంది హాజరు గూర్చి వాకబు చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగేలా చూడాలన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

● కలెక్టర్ కుమార్ దీపక్

● ఆశ్రమ పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థుల గైర్హాజరుపై కలెక్టర్ అసహనం



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

కాసిపేట, జూలై24 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా వైద్య సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కుమార్ దీపక్ వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మల్కపల్లి, రేగులగూడెం, దేవాపూర్ ఆశ్రమ పాఠశాలలను ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రతపై ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జ్వరపీడిత గ్రామాలను గుర్తించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వ్యాధుల నియంత్రణపట్ల అవగాహన పెంచాలన్నారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలతో పాటు మోడల్ కాలేజీ ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కేజీబీవీల్లోని భోజన నిర్వహణను పరిశీలించారు. పాఠశాలల్లో అడ్మిషన్లు తక్కువగా ఉండడం, విద్యార్థుల గైర్హాజరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.

మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు పాఠాలు బోధించారు. హాస్టల్‌లో కిచెన్‌సెడ్ లేక ఇబ్బంది పడుతున్నామని వంట సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా షెడ్డు మంజూరు చేశారు. కేజీబీవీలో అదనంగా టాయిలెట్ల నిర్మాణాలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం నాయక్ మండల ప్రత్యేకాధికారి, ఆశ్రమ పాఠశాలల ప్రత్యేకాధికారి రాజేశ్వరి, ఎండీపీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో సప్తర్ అలీ పాల్గొన్నారు.

గ్రామపాలన అధికారి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లాలో ఈ నెల 27న జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే గ్రామపాలన అధికారి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గ్రామపాలన అధికారులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు లైసెన్స్ సర్వేయర్లకు పరీక్ష ఉంటుందన్నారు. అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవన్నారు. అదనపు కలెక్టర్ చంద్రయ్య, ఆర్డీవోలు శ్రీనివాస్‌రావు, హరికృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచిర్యాల పట్టణ అభివృద్ధి శూన్యమని, పట్టణంలో అరాచకాలు, దాడులు చెలరేగిపోవడం దురదృష్టకరమని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జాడి సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసనతెలిపి, అధికారులకు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ లక్షలాది రూపాయలు కేటాయించి కట్టిన ఐలాండ్స్‌లను కూల్చివేయడం బాధాకరమన్నారు. వీటిని ప్రజలు గమనిస్తున్నారన్నారన్నారు. ఇప్పటికైనా ప్రజా సంక్షేమానికి పాటు పడాలన్నారు.

ఈ కార్య క్రమంలో నస్పూర్ పట్టణాధ్యక్షుడు సుబ్బయ్య, నాయకులు పవన్‌కుమార్, వాసు, కుమార్, ఎర్రయ్య రాజు, తిరుపతి, హైమద్, రామన్న, భూమేష్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

శాంతిభద్రతల కోసం సమన్వయంతో పని చేయాలి

● రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝా



సమీక్ష సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు

మంచిర్యాలక్రైం, జూలై24 (ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల కోసం నేరాల నియంత్రణ కోసం పోలీసు అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌కు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జోన్‌లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్షాధారాల సేకరణ, చార్జీ షీటు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. కమిషనరేట్ పరిధిలో గ్రేవ్ కేసులు మహిళలపై నేరాలు ఆస్తినేరాలు, ఫోక్సో కేసులు, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమా చారంతో పాటు గత ఆరు నెలల కాలంలో జరిగిన తప్పిదాలు భవిష్యత్‌లో కేసుల పరిష్కారంకోసం ఏవిధమైన చర్యలు తీసుకోవాలో అధికారులకు సూచించారు. సైబర్ క్రైంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, నేరాల నివారణకు దర్యాప్తు నిర్వహించాలని పోలీసుస్టేషన్ పరిధిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్కు చేస్తే నేరాల నియంత్రణ, ప్రజలతో మంచి సంబంధాలు పెరుగుతాయన్నారు. నేరాల నియంత్రణ కోసం పెట్రోలింగ్ నియంత్రణకు పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, మల్లారెడ్డి, మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కాసిపేట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ భోజన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ కన్వీనర్ వేల్పుల కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయ బదీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీని ప్రకటించి అమలు చేయాలన్నారు. పలు ప్రధానమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమేశ్, వేణుమాధవ్ గోవింద్, జ్యోతి, రాధిక, ప్రియాంక, ఉష, వరలక్ష్మీ, సుగుణ, మెహర్ ఉన్నీసా బేగం పాల్గొన్నారు.

హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ అనిత పేర్కొన్నారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని సాయికుంటలోని గిరిజన బాలికల హాస్టల్‌ను సందర్శించారు. ఇద్దరు బాలికలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన నేపథ్యంలో ఆమె అక్కడకు వెళ్లి పరిశీలించారు. కిచెన్ వెనకాల నీరు నిల్వ ఉండడంతో వెంటనే తొలగించాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు

భీమిని, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నతిమ్మాపూర్ తంగళ్లపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న ఎర్రవాగు వద్ద అధికారులు గురువారం వాగుకు ఇరువైపులా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి కన్నెపల్లి మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన బోరుకుంట రాజం ఎర్రవాగు వద్ద చిక్కుకున్న సంఘటనతో కలెక్టర్ ఆదేశాల మేరకు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

భోజనంలో మెనూ పాటించాలి

● కలెక్టర్ వెంకటేష్ దోత్రే



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

రెబ్బెన, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. రెబ్బెన మండలం వంకులంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలన్నారు. ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయాలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు. అనంతరం మండలంలోని కైరిగాం గ్రామంలో పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసి మందుల స్టాక్, ఆసుపత్రికి సంబంధించిన రిజిస్టర్‌ను పరిశీలించారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం, తహసిల్దార్ సూర్య ప్రకాష్, ఎంఈవో వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలను మండల విద్యాధికారులు ప్రతి రోజు విధిగా సందర్శించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎంఈఓలు, సెర్ప్ ఏపీఎంలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. విద్యార్థుల శ్రేయస్సు కొరకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులపై ఇప్పటి నుంచి ఉపాధ్యాయులు దృష్టి సారించాలని, సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేని చోట ప్రత్యామ్నాయ ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని తెలిపారు. 2వ విడత ఏక రూప దుస్తులు విద్యార్థులకు అందించేందుకు విద్యార్థుల కొలతలు తీసుకుని సిద్ధం చేయాలని ఏపీఎంలను ఆదేశించారు. మొదటి విడతలో విద్యార్థులకు రూ.100కు ఏక రూప దుస్తులు అందించేందుకు డిక్లరేషన్ తీసుకోవాలని, దుస్తులు కుట్టిన మహిళా సంఘాల ఖాతాల్లో నిధులు త్వరగా జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు.

చెరువులకు జలకళ



బెజ్జూరులో మత్తడి పారుతున్న చెరువు

బెజ్జూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలం లోని చెరువులకు జలకళ సంతరించుకుంది. గత కొద్ది రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లో వరద నీరు చేరక పోవడంతో సాగుపై ప్రశ్నార్థకం ఏర్పడింది. చెరువుల నీరు చేరక పోవడంతో ఆయకట్టు కింద సాగు చేసిన అన్నదాతలు ఆందోళన పడగా ఆలస్యంగా కురిసిన భారీ వర్షాలకు చెరువులన్నీ నీటితో నిండి కళకళలాడుతున్నాయి. దీంతో ఆయకట్టు కింద సాగు చేసి రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మండల పరిధిలో పెద్దగా సాగు నీటి ప్రాజెక్టులు లేక పోవడం, చిన్న చిన్న చెరవులపై ఆధార పడి సాగు చేయడంతో పాటు పూర్తి స్థాయిలో వర్షాధారంపైనే ఆధార పడి రైతులు వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లో నీరు చేరడంతో పంటల సాగుకు ఇబ్బందులు తొలగనున్నాయి.

పేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

దండేపల్లి జూలై 24 (ఆంధ్రజ్యోతి): వెల్గనూర్ గ్రామానికి చెందిన ఎర్ర బోయిన మధులిఖిత వైద్య ఖర్చుల కోసం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అండగా నిలిచారు. ఇటీవల మధు లిఖిత అనారోగ్యానికి గురై హైదరా బాద్‌లో నిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్స కోసం చేరాడు. ఆమె వైద్య ఖర్చుల కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే నివాస గృహంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ చేతుల మీదుగా వైద్య ఖర్చుల కోసం రూ.లక్షా 50 వేల ఎల్‌వోసి పత్రాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎడ తెరిపి లేని వర్షం



చింతలమానేపల్లిలో నాయకపుగూడ వాగును దాటుతున్న గ్రామస్థులు



కాగజ్‌నగర్ పెద్దవాగులో పెరిగిన నీటి ఉధృతి

చింతలమానేపల్లి/బెజ్జూరు/కెరమెరి/దహెగాం/పెంచికలపేట/కాగజ్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పలు మండలాల్లో గురువారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. చింతలమానేపల్లి మండల వ్యాప్తంగా ఎడ తెరిపి లేకుం డా వర్షం కురుస్తుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకదాటిగా కురిసిన వర్షానికి దిందా-కేతిని గ్రామాల మధ్య వాగు ఉప్పొంగి ప్రవహించడంతో దిందా గ్రామ వాసులకు రాక పోకలు నిలిచి పోయాయి. శివపల్లి వాగు, బాబాసాగర్, నాయకపుగూడ వాగు ఉప్పొంగి ప్రవహిస్తుంది. అయినప్పటికీ గ్రామస్థులు ప్రమాదకంగా వాగు గుండా ఎడ్లబండిపై దాటారు. మండల కేంద్రంలోని పలువురి ఇళ్లలోకి వరద నీరు చేరింది. కార్యదర్శి ఆసీఫ్ ఆలీ ఆధ్వర్యంలో నీటిని మళ్లించారు. అలాగే పంట పొలాలు, చేనులలో రోడ్లపై వరద నీరు పారింది. దిందా వాగు ఉధృతిని గురువారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా పరిశీలించారు. ఆమె వెంట తహసీల్దార్ దౌలత్, పోలీసు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. బెజ్జూరు మండలంలో గురువారం ఉదయం నుంచి ఎడ తెరిపి లేకుండా ముసురు వాన కురుస్తోంది. దీంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులకు ఆటంకం కలిగింది. : కెరమెరి మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి నుంచి ముసురు వర్షం కురిసింది. దీంతో రైతులు తమ వ్యవసాయ పనులు చేయడానికి వీలు లేకుండా పోయింది. లక్మాపూర్ వాగు పొంగడంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దహెగాం మండల వ్యాప్తంగా గురువారం ముసురు వర్షం కురిసింది. దీంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఇంటికే పరిమితమయ్యారు. పెంచికలపేట మండలంలో ఉదయం నుంచి ఎడ తెరిపి లేకుండా ముసురు వాన కురుస్తోంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉచ్చమల్లవాగు, పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఆగర్‌గూడ గ్రామంలోని తాళ్ల దేవాజీ ఇంటి గోడలు కూలి పోయాయి. కాగజ్‌నగర్ పెద్దవాగులో నీటి ప్రవాహం పెరిగింది. పట్టణంలో గురువారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. సంజీవయ్య కాలనీ, మార్కెట్ ఏరియా, ఇతర లోతట్టు ప్రాంతాల్లోకి వర్షం నీరు చేరింది.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

భీమిని, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దపేట గ్రామానికి చెందిన వశాక పోచుమేర(49) అనే వ్యక్తి గురువారం విద్యుత్ షాక్‌తో మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోచుమేర తన పొలం పనులను ముగించుకుని ఇంటికి చేరుకున్నాడు. ఇంట్లో కాలకృత్యాలు ముగించి తడిబట్టలతో ఉన్న పోచుమేర అనంతరం తన పక్కన ఉన్న ఇనుప కూలర్‌కు తగలడంతో ఒక్కసారిగా షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే భార్య నానుబాయి గమనించి చుట్టుపక్కల వారికి విషయం చెప్పడంతో వారు వచ్చి చూడగా అప్పటికే పోచుమేర మృతి చెందినట్లు గుర్తించారు. భార్య నానుబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

పాము కాటుతో మహిళ..

మందమర్రిరూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన మంద శ్రీలత (30) పాము కాటుతో మృతిచెందింది. స్థానిక ఏఎస్ఐ మాజిద్ తెలిపిన వివరాల ప్రకారం శ్రీలత బుధవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటకు వెళ్లగా కుడి కాలు మడపై పాముకాటు వేసింది. విషయం తన భర్త మంద రాజుకు చెప్పడంతో వెంటనే 108లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలు భర్త మంద రాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

మనస్తాపంతో ఒకరి ఆత్మహత్య

కాగజ్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండంలోని భట్టుపల్లికి చెందిన నస్పూరి రాంచందర్(44) అనే వ్యక్తి భార్య కొంత కాలంగా ఇంటికి రావడం లేదని పెద్ద వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రూరల్ ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం నస్పూరి రాంచందర్ భార్య కొంత కాలంగా ఇంటికి రావడం లేదు. దీంతో మనస్తాపం చెంది రెండో రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో రాంచందర్ తల్లి బాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కింద కేసు నమోదు చేశారు. గురువారం కాగజ్‌నగర్ మండలం బోడెపల్లి పెద్దవాగులో వద్ద మృతదేహం ఉన్నట్లు తెలియడంతో అక్కడికికి వెళ్లి పరిశీలించారు. కుటుంబ సభ్యులు రాంచందర్‌గా గుర్తించడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్



వాంకిడిలో మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ

వాంకిడి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్ చేపడుతున్నామని సీఐ సత్యనారాయణ అన్నారు. ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఏఎస్పీ చిత్తరంజన్ ఆదేశాల మేరకు గురువారం వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మీనగర్ కానీలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ లక్ష్మీనగర్ కాలనీలోని ఇళ్లను తనిఖీ చేశామని అన్నారు. ఈ సందర్భంగా ధ్రువపత్రాలు లేని 10, నంబర్ ప్లేట్‌లు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నేరాల నియంత్రణపై కాలనీవాసులకు సీఐ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్, కొమురయ్య, శ్యాంరావులతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రెబ్బెన,(ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణ కోసం కార్డన్‌సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐ బుద్దె స్వామి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం కైరిగూడలో కార్డన్‌సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్, తిర్యాణి ఎస్సై శ్రీకాంత్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

దండేపల్లి జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి పోటీతత్వంతోనే చదువుకుంటేనే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆదిశగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని అ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎండి శరీఫోద్దీన్, ప్రధానోపాధ్యాయుడు మంత్రి రాజు కోరారు. హైదరాబాద్ చెందిన బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని రెబ్బనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పేద విద్యార్థులకు స్టడి మెటీరియల్, స్టేషనరీ వస్తువులను విద్యార్థులకు అందజేశారు.



మృతుడి కుటుంబానికి చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న కేకే గ్రూపు ఏజెంట్, అధికారులు

మందమర్రిటౌన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిలో కోల్ కట్టర్‌గా పనిచేస్తున్న మోకనపల్లి లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన సతీమణి సరితకు మ్యాచింగ్ గ్రాంట్ రూ. 15.80 లక్షల చెక్కును కేకే గ్రూపు ఏజెంట్ రాంబాబు అందజేశారు. గురువారం కేకే 5 గనిపై నిర్వహించిన కార్యక్రమంలో చెక్కును పంపిణీ చ ఏశారు. ఆయన మాట్లాడుతూ మృతునికి సంస్థ నుంచి రూ. 7.50 లక్షలు, అదే విధంగా ఉద్యోగుల నుంచి సేకరించిన రూ. 7.87 లక్షలు కలిపి మొత్తం రూ.15.87 లక్షల చెక్కును అందించామని చెప్పారు. దీనిలో సంస్థకు చెందిన రూ.7.50 లక్షలను ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రంగా అందించామన్నారు. డబ్బులను జాతీయ బ్యాంకులో పొదుపు చేసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో గని మేనేజర్ శంభునాథ్‌పాండే, రక్షణాధికారి రమేష్, సంక్షేమాధికారి రవళి, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

మందమర్రిటౌన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమయూనియన్ ముందుకు సాగుతుందని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ తెలిపారు. గురువారం కేకే 5 గనిపై కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు తమ యూనియన్ నమ్మకం పెట్టుకుని గుర్తింపు సంఘంగా గెలిపించారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గని ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్, పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్,నాయకులు ప్రేంలాల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

డిస్మిస్ జేఎంఈటీలకు తిరిగి ఉద్యోగం

● సింగరేణితో ఏఐటీయూసీ నాయకుల ఒప్పందం



ఒప్పంద పత్రం మార్చుకుంటున్న నాయకులు, అధికారులు

శ్రీరాంపూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): గతంలో డిస్మిస్ అయిన జేఎంఈటీలను తిరిగి ఉద్యోగంలోకి తీసుకునేందుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఒప్పందం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని రీజనల్ లేబర్ కమీషర్ కార్యాలయంలో యూనియన్ నాయకులు, యాజమాన్య ప్రతినిధులు గురువారం ఒప్పందంపై సంతకాలు చేశారు. రీజనల్ చీఫ్ లేబర్ కమీషర్ శ్రీనివాసులు సమక్షంలో సంస్థ నిబంధనలు 12(3) క్లాస్-బీ ప్రకారం సంతకాలు చేశారు. ఈ ఒప్పందం వెంటనే అమల్లోకి వస్తుంది. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య మాట్లాడుతూ, గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సింగరేణి సీఎండీ బలరాంతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో జేఎంఈటీలను తిరిగి ఉద్యోగంలోకి తీసుకునేందుకు హామీ పొందామన్నారు. ఈ మేరకు ఆర్‌ఎల్‌సీ కార్యాలయంలో సంస్థ ప్రతినిధులతో కలిసి ఒప్పందంపై సంతకాలు చేశామన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు సంస్థకు అందించాలని, ఒక ఏడాదిలో 190 మస్టర్లు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జీఎం (పర్సనల్) కవితా నాయుడు, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(ఐఈడీ) రవికుమార్, ఏజీఎం(పర్సనల్) అజయ్ కుమార్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, ఉప ప్రధాన కార్యదర్శులు వీరభద్రయ్య, వైవీరావు, ముష్కె సమ్మయ్య పాల్గొన్నారు.

ప్రమాదరహిత సంస్థగా గుర్తింపు తీసుకురావాలి

శ్రీరాంపూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సింగరేణిని ప్రమాదరహిత సంస్థగా గుర్తింపు తీసుకురావాలని డీజీఎంఎస్(మైనింగ్) ఎన్. నాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం ఆయన బెల్లంపల్లి రీజియన్ జీఎం(రక్షణ) రఘుకుమార్‌తో కలిసి శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కే 5 గనిని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ, గనిలో రక్షణ చర్యలు తీసుకోవడం మరువరాదన్నారు. ప్రమాదరహిత సింగరేణిగా ఏర్పడేందుకు ఉద్యోగులు తమ శాయాశక్తులా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కే 5, 6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, ఇన్‌చార్జి రక్షణాధికారి రాందాసు, సర్వే అధికారి సంపత్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మంత్రి వివేక్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీ యూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కోరారు. ఈ మేరకు వారు గురువారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందించారు. అనంతరం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ మాట్లాడుతూ, సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని, ఈఎస్ఐ వైద్య సౌకర్యం అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్థానిక నిరుద్యోగులకు, భూ నిర్వాసితులకు సింగరేణి ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కాంట్రాక్ట్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఫ్రోజ్‌ఖాన్, ఎర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు క్రిష్టోఫర్, నాయకులు జెట్టి మల్లయ్య, ఖాతరాజు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సులభ్ కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలి

శ్రీరాంపూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలోని సులభ్ కాంప్లెక్స్‌లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కలల్పించాలని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి బ్రహ్మానందం కోరారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్‌లోని ఈఎస్ ఐ జాంయింట్ డైరెక్టర్ రంజిత్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ, 213 క్రితం సింగరేణి యాజమాన్యం గత 30 ఏళ్ల క్రితం సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థకు నిర్వహణ బాధ్యతలు ఇచ్చారన్నారు. ఒక్కో సులభ్ కాంప్లెక్స్‌కు 25 వేల రూపాయల చొప్పున నిర్వహణకు అందిస్తున్నారన్నారు. కానీ సులభ్ ఇంటర్నేషనల్ సంస్థ కార్మికులకు సక్రమంగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. కార్మికులు పనిచేస్తున్న క్రమంలో అనారోగ్యాలకు గురవుతున్నారని, చికిత్స చేయించుకునేందుకు వారికి ఆర్థిక స్థోమత లేదని తెలిపారు. కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలనిఈ మేరకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న, రాష్ట్ర నాయకుడు ఎస్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను అధిగమించాలి

మందమర్రిటౌన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : కేకే 5గనికి సంబంధించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంతో పాటు అదనపు ఉత్పత్తి సాధించాలని కేకే 5 గని మేనేజర్ శంభుకునాథ్ పాండే తెలిపారు. గని కార్మికులకు గురువారం ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రక్షణాదికారి రమేష్, ఏఐటీయూసీ నాయకుడు కంది శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంబోడియాలో సైబర్ మోసాలు..

105 మంది భారతీయుల అరెస్టు

- 138 ప్రాంతాల్లో కాంబోడియా పోలీసుల దాడులు
- 3,075 మంది అనుమానితుల పట్టివేత

న్యూఢిల్లీ, జూలై 24: కాంబోడియా కేంద్రంగా చైనా సైబర్ నేరగాళ్లు నిర్వహిస్తున్న కాల్ సెంటర్లపై అక్కడి పోలీసులు దాడులు జరిపారు. 15 రోజుల పాటు.. 138 ప్రాంతాల్లో జరిపిన ఈ దాడుల్లో మొత్తం 3,075 మంది అనుమానితులను అరెస్టు చేశారు. వీరిలో 105 మంది భారతీయులున్నారు. నిజానికి భారతీయులను ఉద్యోగాల పేరుతో కాంబోడియా, మయన్మార్ వంటి దేశాలకు తీసుకెళ్తున్న చైనా సైబర్ కేటుగాళ్లు.. వారిని అక్కడ నిర్బంధిస్తున్నారు. బలవంతంగా సైబర్ నేరాల కాల్ సెంటర్లు నిర్వహించేలా చేస్తున్నారు. మాట వినకుంటే.. కరెంటు షాకులివ్వడం, తిండితిప్పలు లేకుండా చేస్తూ.. హింసిస్తున్నారు. దీనిపై భారత ప్రభుత్వం పలు దఫాలుగా కాంబోడియా ప్రభుత్వంతో చర్చించింది. ఈ క్రమంలో కాంబోడియా పోలీసులు ఈ దాడులు జరిపారు. అరెస్టయిన వారిలో భారతీయులతోపాటు.. వివిధ దేశాల పౌరులు ఉన్నారు. కాగా.. ఈ దాడుల్లో అరెస్టయిన 105 మంది భారతీయులను వెనక్కి రప్పించేందుకు కేంద్ర హోంశాఖ చర్యలను ప్రారంభించినట్లు తెలుస్తోంది.

అమెరికాలో భారీగా పడిపోయిన జననాల రేటు

న్యూయార్క్, జూలై 24: అమెరికాలో సంతానోత్పత్తి దారుణంగా పడిపోతోంది. గతంలో ఎప్పుడూ లేనంత తక్కువగా గత ఏడాది జననాల రేటు నమోదైంది. 2024కు సంబంధించి వ్యాధి నియంత్రణ, నివారణ సెంటర్లు (సీడీసీ) తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో సంతానోత్పత్తి తగ్గిపోయిన విషయం స్పష్టమైంది. జనాభా భర్తీ రేటు ప్రకారం సగటున ప్రతి మహిళకు 2.1 కంటే ఎక్కువగా పిల్లలు ఉండాల్సిన తరుణంలో.. అమెరికాలో జననాల రేటు 1.6 కంటే తక్కువగా నమోదైందని సీడీసీ వెల్లడించింది. 1960ల్లో యూఎస్‌లో జననాల రేటు సుమారు 3.5గా ఉంది. ఆ తర్వాత నుంచి క్రమంగా క్షీణిస్తూ వస్తోంది. జననాల రేటు తగ్గిపోతోందన్న హెచ్చరికల నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం సంతానోత్పత్తిని పెంచడానికి ఇటీవల చర్యలు చేపట్టింది.

గర్భిణి అనుమానాస్పద మృతి

- భార్య మృతదేహంతో 3 రోజులు ఇంట్లోనే భర్త
- స్థానికులు గమనించడంతో పరారీ

బెంగళూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి): బెంగళూరు నగర పరిధిలోని హెణ్ణూరు థణిసంద్రలో ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె మృతదేహంతో భర్త ఇంట్లోనే మూడు రోజులపాటు గడిపాడు. ఆ ఇంట్లోంచి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించారు. దీంతో బుధవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివం, ఆయన భార్య సుమన్ ఆ ఇంట్లో నివసించేవారు. శివం పెయింటింగ్ పనులు చేసేవాడు. మూడురోజుల కిందట సుమన(22) అనుమానాస్పదంగా మృతి చెందింది. ఆ రోజు శివం పనుల కోసం బయటకు వెళ్లాడు. భార్య మృతిచెందాక పనులకు వెళ్లాడా, ఆయన వెళ్లాక ఆమె మృతిచెందిందా అన్నది స్పష్టత లేదు. కానీ ఆ మరుసటి రోజు భార్య మృతదేహం వద్దే శివం గడిపినట్లు, అక్కడే మద్యం సేవించి, భోజనం చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. మూడో రోజు బుధవారం ఇంటి నుంచి దుర్వాసన రావడం మొదలైంది. దీంతో స్థానికులు ఆ రోజు మధ్యాహ్నం ఇంట్లోకి వెళ్లగా.. శివం ఒక్కసారిగా అక్కడి నుంచి పారిపోయాడు. వెంటనే వారు హెణ్ణూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సుమన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని, శివం కోసం గాలిస్తున్నారు. సుమన మృతికి కారణాలను పోలీసులు అన్వేషిస్తున్నారు.

అనిల్ అంబానీ సంస్థలపై ఈడీ దాడులు

న్యూఢిల్లీ, జూలై 24: మూడువేల కోట్ల రూపాయల బ్యాంకు రుణ మోసం, నగదు అక్రమ చలామణీ కేసు దర్యాప్తులో భాగంగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కంపెనీలు, ఎస్ బ్యాంకుకు చెందిన 35 కార్యాలయాలపై దాడులు చేశారు. నగదు అక్రమ చలామణీ నిరోధక చట్టం కింద 25 మందిని ప్రశ్నించారు. ఆయా కార్యాలయాల నుంచి పలు పత్రాలు, కంప్యూటర్ ఉపకరణాలను (ఎక్స్‌టర్నల్ హార్డ్ డిస్కులు, పెన్‌డ్రైవ్‌ల వంటివి) స్వాధీనం చేసుకున్నారు. 2017-2019 మధ్య 'ఎస్ బ్యాంకు' అధికారులకు రిలయన్స్ గ్రూపు కంపెనీలు లంచాలు ఇచ్చి.. ఆ బ్యాంకు నుంచి రూ.3000 కోట్ల మేర రుణాలు పొంది, ఆ రుణాలను అక్రమంగా దారి మళ్లించాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఆ రుణాల మంజూరుకు ఎస్‌బ్యాంకు వర్గాలు పలు నిబంధనలను ఉల్లంఘించాయని.. పాత తేదీతో రూపొందించిన రుణ మంజూరు గుర్తింపు పత్రాలను ఉపయోగించాయని.. మంజూరైన రుణాలను రిలయన్స్ గ్రూప్‌లోని పలు ఇతర సంస్థలకు, షెల్ కంపెనీలకు మళ్లించారని ఆరోపణలు రావడంతో.. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) 2022 సెప్టెంబరులో రెండు కేసులు నమోదు చేసింది. ఈ రెండు కేసుల్లోనూ ఎస్ బ్యాంకు సహ వ్యవస్థాపకుడు, ఆ బ్యాంకు మాజీ ఎండీ రాణా కపూర్ పేరును సీబీఐ ప్రస్తావించింది. సీబీఐ పెట్టిన రెండు కేసులతోపాటు.. ఈ వ్యవహారానికి సంబంధించి నేషనల్ హౌసింగ్ బ్యాంక్, సెబీ, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ, బ్యాంక్ ఆఫ్ బరోడా ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. బ్యాంకులను, షేర్‌హోల్డర్స్‌ను, ఇన్వెస్టర్లను, ఇతర ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజాధనాన్ని దారి మళ్లించడానికి పక్కా ప్రణాళికతో ఈ ఫ్రాడ్‌కు రూపకల్పన చేసినట్టు ఆయా సంస్థలు ఇచ్చిన నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అప్పట్లో రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు రుణం మంజూరు కావడానికి ముందే.. ఎస్ బ్యాంకు ప్రమోటర్లు 'నగదు (లంచం)' అందుకున్నట్టుగా ఈడీ తన ప్రాథమిక దర్యాప్తులో గుర్తించిందని విశ్వసనీయవర్గాల సమాచారం. ఎస్‌బ్యాంకు వద్దే కాదు.. కెనరా బ్యాంకు వద్ద సైతం ఆర్‌కామ్ ఇదే తరహాలో లంచాలిచ్చి రూ.1050 కోట్లకు పైగా రుణాలను పొందిన వైనంపైనా ఈడీ దృష్టి పెట్టినట్టు సమాచారం. రిలయన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థ బ్యాంకులు జారీ చేసే ఏటీ-1 (అడిషనల్ టైర్-1) బాండ్లలో రూ.2850 కోట్ల దాకా పెట్టుబడి పెట్టిందని.. అందుకు బదులుగా ఆయా బ్యాంకులు రుణాలు మంజూరు చేశాయని ('క్విడ్ ప్రో కో'గా) ఈడీ భావిస్తున్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. కాగా.. ఈడీ సోదాలతో తమ వ్యాపార కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావమూ పడలేదని రిలయన్స్ పవర్, రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీలు వేర్వేరు ప్రకటనలు చేశాయి. ఈడీ సోదాలకు సంబంధించి మీడియా కథనాల్లో పేర్కొంటున్న ఆరోపణలు రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్) లేదా రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్) పదేళ్ల క్రితం జరిపిన లావాదేవీలకు సంబంధించినవని వెల్లడించాయి.

ఇదేం తీర్పు?

- నటుడు దర్శన్‌కు కర్ణాటక హైకోర్టు బెయిల్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



బెంగళూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చిత్రదుర్గ రేణుకాస్వామి హత్య కేసులో కన్నడ నటుడు దర్శన్, ఇతర నిందితులకు బెయిల్ మంజూరుచేసిన హైకోర్టుపై సుప్రీంకోర్టు ఆగ్రహించింది. 'వివేకాన్ని వాడే హైకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చిందా.?' అని ఘాటుగా ప్రశ్నించింది. న్యాయ విచక్షణాధికారం తీవ్రంగా దుర్వినియోగం అయిందని వ్యాఖ్యానించింది. బెయిల్ ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై నిర్ణయాన్ని సుప్రీంకోర్టు రిజర్వులో ఉంచింది. 'ఇలాంటి కేసుల్లో బెయిల్ ఇవ్వవచ్చా? హైకోర్టు చేసిన తప్పునే మేం కూడా చేయదలుచుకోలేదు. బెయిల్ తీర్పును ఇచ్చేముందు విచక్షణాధికారాన్ని కోర్టు ఉపయోగించిందో లేదో పరిశీలించాలని అనుకుంటున్నాం. అందువల్ల పిటిషన్‌పై తొందరపడి తీర్పు ఇవ్వడంగానీ, విడుదలకు లేక శిక్షలకు ఆదేశాలు ఇవ్వడంగానీ చేయబోం" అని న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా.. దర్శన్, ఇతర నిందితులకు బెయిల్ ఇచ్చిన తీరును బెంచ్ తప్పుబట్టింది. "ప్రతి బెయిల్ తీర్పును హైకోర్టు ఇలాగే రాస్తుందా? ఈ కేసును హైకోర్టు చూసిన దృష్టి ఎక్కువగా మమ్మల్ని ఇబ్బంది పెట్టింది. సెషన్స్ కోర్టు జడ్జి అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ, హైకోర్టు న్యాయమూర్తి ఇలాంటి పొరపాటు చేయడమేంటి? ఇంతేనా జడ్జి అవగాహన?. ఇది కుట్ర, హత్యలకు సంబంధించిన కేసు కావడంతో మా స్వరం కొంచెం కటువుగానే ఉంటుంది." అని బెంచ్ తెలిపింది. రేణుకాస్వామి హత్య కేసులో నటుడు దర్శన్, నటి పవిత్రాగౌడ, ఇతర నిందితులకు గత ఏడాది డిసెంబరు 13న కర్ణాటక హైకోర్టు బెయిల్ ఇచ్చింది. దీనిపై కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ సందర్భంగా ఈ కేసులో పవిత్ర పాత్రపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. "అంతా మీవల్లే జరిగింది. మీరు అక్కడ లేకపోతే ఏ2 పట్టించుకునేవారుకాదు. ఏ2 స్పందించకపోతే మిగతావారూ పట్టించుకునేవారు కాదు. మొత్తం సమస్యకు మీరే కారణం." అంటూ ఆగ్రహించింది. దీనిపై పవిత్ర తరఫు న్యాయవాది స్పందిస్తూ.. "ఆమెకు (రేణుకాస్వామి నుంచి) అభ్యంతరకర మెజేస్‌లు వచ్చేవి. నేరుగా మాట్లాడిన కాల్ రికార్డులు లేవు. అపహరణ, హత్యతో ఆమెకు సంబంధం ఉన్నట్టు ఆధారాలు లేవు" అని వాదించారు. అయితే, తాము వాదనల లోతుల్లోకి వెళ్లదలుచుకోలేదని బెంచ్ స్పష్టం చేసింది. గార్డులు కిరణ్, పునీత్‌ల వాంగ్మూలాలను హైకోర్టు ఎందుకు తిరస్కరించిందని బెంచ్ నిలదీసింది. కర్ణాటక ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. కాల్ డేటా రికార్డులు, లొకేషన్ పిన్‌లు, దుస్తులపై, వాహనంలో దొరికిన డీఎన్ఏ, ఇతర ఆధారాలు వారిద్దరి వాంగ్మూలాలను ధ్రువీకరించాయని వాదించారు. సాక్ష్యాధారాల తీరుపై బెంచ్ పలు ప్రశ్నలు సంధించింది. "నిందితుల నుంచి మీరు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. దాడి దృశ్యాలను దానిలో ఎలా బంధించారు?." అని ప్రశ్నించింది. దీనికి లూథ్రా బదులిస్తూ.. దాడి ఫొటోలు ఏ2కు ఫార్వర్డ్ అయ్యాయని, తనను కొట్టవద్దు అని హతుడు వేడుకొంటుండగా తీసిన ఫొటో కూడా అందులో ఉన్నదని తెలపగా, బెంచ్ విస్మయానికి గురయింది. "ఒకవైపు కొడుతున్నారు.. మరోవైపు ఫొటోకు పోజు ఇస్తున్నారు.. నిజంగా నమ్మలేకపోతున్నాం." అని వ్యాఖ్యానించింది. వారు తమ అభిమాన నటుడి కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉండే దర్శన్ అభిమాన సంఘానికి చెందినవారని లూథ్రా వివరించారు. "ఇదో కిరాతక హత్య. సోషల్ మీడియాలో పోస్టు చేశారనే కారణంగా రేణుకాస్వామిని కిడ్నాప్ చేసి కిరాతకంగా హతమార్చారు. నిందితులు దర్శన్, పవిత్రగౌడ సహా అందరి కండిషన్ బెయిల్‌ను రద్దు చేయాలి" అని ఆయన కోరారు. కాగా, దర్శన్ తరఫు న్యాయవాది కపిల్‌సిబల్ మరో కేసును వాదించేందుకు వెళ్లడంతో లిఖితపూర్వక వాదనల కోసం వారంరోజుల గడువు ఇస్తున్నామని బెంచ్ తెలిపింది. దీంతో బెయిల్ రద్దు కావచ్చునని నిందితులలో భయం పట్టుకుంది. నిందితులకు వ్యతిరేకంగానే తీర్పు ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. 'డెవిల్' సినిమా షూటింగ్ కోసం నటుడు దర్శన్ థాయ్‌లాండ్‌కు వెళ్లిన విషయం తెలిసిందే.

నకిలీ ఓట్లను అనుమతించేదే లేదు

- ఓటర్ల తొలగింపు అబద్ధం: సీఈసీ
- బిహార్‌లో ప్రత్యేక సవరణకు సమర్థన

న్యూఢిల్లీ, జూలై 24: బిహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ(ఎస్ఐఆర్)ను ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ గట్టిగా సమర్థించుకున్నారు. నకిలీ ఓటర్లు ఓటేయడానికి అనుమతించే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో అసలైన ఓటర్లను తీసివేస్తున్నామన్న విపక్షాల ఆరోపణలను ఖండించారు. ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అమలు చేయబోతున్నట్లు ఆయన తాజాగా ప్రకటించారు. అయితే కర్ణాటకలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని.. నూరు శాతం రుజువులున్నాయని.. ఒక నియోజకవర్గంలో వందలు, వేల అదనపు ఓటర్లను చేర్చారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. అయితే నిరాధార ఆరోపణలు చేయొద్దని, రాజ్యాంగ సంస్థను బెదిరిస్తున్నారని ఈసీ ఆక్షేపించింది. కాగా, బిహార్లో ప్రత్యేక సవరణను నిరసిస్తూ ఇండియా కూటమి ఎంపీలు గురువారం పార్లమెంటు ద్వారం వద్ద వరుసగా నాలుగో రోజూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాహుల్ ఈసీపై విరుచుకుపడ్డారు. కర్ణాటకలో ఓ లోక్‌సభ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. దీనిపై 90 శాతం కాదు.. నూరు శాతం రుజువులు చూపిస్తామని తెలిపారు. అయితే.. రాహుల్ చేసిన ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. నిరాధార ఆరోపణలు చేయడమే గాక.. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎన్నికల కమిషన్‌ను ఆయన బెదిరిస్తున్నారని విమర్శించింది.

జడ్జిల నియామకంలో జాప్యంపై విచారణ

- రెండు వారాల తర్వాత చేపట్టనున్న సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జూలై 24: జడ్జిల నియామకంపై కొలీజియం చేస్తున్న సిఫార్సులను ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తుండడాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన వ్యాజ్యాలపై విచారణ జరిపేందుకు గురువారం సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది. రెండు వారాల తరువాత విచారణ చేపడుతామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం పేర్కొంది. ఈ పిటిషన్లను 2023లోనే లిస్టు చేశారని, అనంతరం ఆకస్మికంగా వాటిని జాబితా నుంచి తొలగించారని సీనియర్ న్యాయవాది అరవింద్ దాతర్, న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వన మహోత్సవం

హాజీపూర్, జూలై24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గడ్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల బాబానగర్ ఎంపీయుపీఎస్ పాఠశాలలో గురువారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవో తిరుపతి రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం సుదారాణి ముఖ్య అతిథులుగా పాల్గొనగా పాఠశాల ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్, అటవీ బీట్ అధికారి సుభాష్ పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు



నస్పూర్‌లో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

నస్పూర్/మంచిర్యాల కలెక్టరేట్/జైపూర్/బెల్లంపల్లి/చెన్నూర్/నెన్నెల/శ్రీరాంపూర్/లక్సెట్టిపేట/తాండూరు/జన్నారం/కాసిపేట/మందమర్రిటౌన్/మందమర్రిరూరల్/దండేపల్లి జూలై 24 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. నస్పూర్‌లోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. మంచిర్యాలలో రెడ్‌క్రాస్ సొసైటి ఆనంద నిలయంలో కేక్ కట్ చేశారు. బెల్లంపల్లిలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చెన్నూరు పట్టణంలోని పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ చౌక్ వద్ద బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయా మండలాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

తాండూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు తహసీల్దార్ జ్యోత్స్నకు గురువారం వినతి పత్రం అందించారు. బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, సీపీఎస్ రద్దు చేయాలని, పీఆర్సీ, డీఏలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, దేవదాస్, శంకర్,మాణిక్‌రావు, పాల్గొన్నారు.

రహదారులపై కోతులకు ఆహారం వేయొద్దు

జైపూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : అటవీ మార్గంలోని రహదారులపై కోతులకు ఎలాంటి తినే ఆహార పదార్థాలు వేయవద్దని, అలా వేస్తే జరిమానాలు విధిస్తామని అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్‌కుమార్ పేర్కొన్నారు.

గురువారం వెలిశాల మల్లన్న గుడి అటవీ అభివృద్ధి సంస్థ నీలగిరి ప్లాంటేషన్ సమీపంలోని రహదారి వద్ద కొంత మంది వ్యక్తులు కోతు లకు అరటిపండ్లు వేస్తుంగా వారిని అడ్డుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. రోడ్లపై అరటిపండ్లు, ఇతర తినే వస్తువులు వే యడం వల్ల రోడ్లపైకి కోతులు గుంపులుగా వస్తాయని దీంతో ప్రమాదం జరిగే అవకాశాలుంటాయన్నారు.

రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలి

జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్

మందమర్రిరూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్ పేర్కొన్నారు. గురువారం మందమర్రి మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, ఆదిల్‌పేటలోని మాలిక ఫెర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. బిల్ బిక్కులు, స్టాకు రిజిష్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎరువులను అధిక ధరలకు అమ్మితే చర్యలు ఉంటాయని తెలిపారు. రైతులు కొన్న వాటికి రశీదులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ బానోత్ ప్రసాద్, తహసీల్దార్ సతీష్‌కుమార్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, ఏవో కిరణ్మయి, ఆర్ఐ గణపతి, ఏఈవో తిరుపతి పాల్గొన్నారు.

నెన్నెల : యూరియా కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని భీమిని ఏడీఏ సురేఖ హెచ్చరించారు. యూరియాను ఎంఆర్‌పీ రూ. 266కు మాత్రమే అమ్మాలన్నారు. మండలంలోని ఎరువుల దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, గోదాముల్లో నిల్వలను పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్, ఏవో, ఎస్సైలతో టాస్క్‌ఫోర్స్ టీం ఏర్పాటు చేశామని, ఎరువుల అమ్మకాలపై నిఘా ఉంటుందన్నారు. ఆమె వెంట ఏవో సృజన, ఎస్సై ప్రసాద్ ఉన్నారు.

జైపూర్ : గోదాంలలో యూరియా అక్రమంగా నిల్వ చేస్తే కఠిన చర్యలు తప్పవని జైపూర్ ఎస్ఐ శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి మార్క్ గ్లాడ్‌స్టన్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఫెర్టిలైజర్ దుకాణాల యాజమానులు కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు యూరియా అమ్మినా, వేరే జిల్లాలకు దారి మళ్లించినా చర్యలు తీసుకుంటామన్నారు.

కాసిపేట: ఎరువుల నిల్వలను మండల టాస్క్‌ఫోర్స్ కమిటీ తహసీల్దార్ భోజన్న, మండల వ్యవసాయా ధికారి ప్రభాకర్ పరిశీలించారు. ఈసందర్భంగా తహసీల్దార్ బోజన్న మాట్లాడుతూ మండలంలోని రైతులందరికీ యూరియా నిల్వలు సరిపోయే విధంగా ఉన్నాయి. యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దన్నారు.

దండేపల్లి: ఫర్టిలైజర్ షాప్‌లో యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పావని తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంఏవో గొర్ల అంజిత్‌కుమార్, ఎస్సై తహసీనోద్దీన్‌లు హెచ్చరించారు. కలెక్టర్ ఆదేశానుసారం రెవెన్యూ, వ్యవసాయ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ టీమ్ గురువారం మండలంలోని ముత్యంపేట, చింతపల్లి, మ్యాదరిపేట, తాళ్లపేట ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వంచే ఆమోదించబడిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. ప్రతీ బ్యాగుకు కొనుగోలు చేసిన రైతుకు రసీదు తప్పసరిగా ఇవ్వాలన్నారు.

వేమనపల్లి : మండలంలోని పలు గ్రామాల్లోని ఫెర్టిలైజర్ దుకాణాలను గురువారం పోలీసులు, వ్యవసాయాధికారులు తనిఖీలు నిర్వహించారు. బిల్‌బుక్కులు, స్టాకు రిజిష్టర్‌లను, ఎరువుల నిల్వలను పరిశీలించారు.

ఎరువులను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి వీరన్న, పోలీసులు పాల్గొన్నారు.



తనిఖీలు చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్

జన్నారం: ఎరువుల విక్రయ దుకాణాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్ఐ అనూష ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. యూరియా కొరత ఉండకుండ ఆన్‌లైన్‌లో ఉన్న స్టాక్‌తో పాటునిల్వ ఉన్న స్టాక్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి వద్ద ఉన్న నిల్వలు ఆన్‌లైన్‌తో సరితూగాలని వాటిపై రిపోర్ట్ తయారు చేసి పంపిస్తామని అన్నారు. యూరియా విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. ఆయన వెంట సంగీత, సిబ్బంది ఉన్నారు.

నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలి

వేమనపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : మండల సరిహద్దున ప్రవహిస్తున్న ప్రాణహిత నది బ్యాక్ వాటర్‌తో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ డిమాండ్ చేశారు. గురువారం ముల్కలపేట, రాచర్ల గ్రామాల శివారులో నష్ట పోయిన పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. మండలంలో నది బ్యాక్ వాటర్‌తో వేలాది ఎకరాల్లో పంటలు నష్ట పోయినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు కనీసం పరిశీలించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా అధికారులు స్పందించి నష్టపరిహారం రైతులకు వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఎనుమలు వెంకటేష్, కొప్పుల చరణ్‌రాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌గౌడ్, నాయకులు అజయ్‌కుమార్, పోశం, సతీష్ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

వేమనపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : నీల్వాయి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను గురువారం ఎంపీడీవో కుమారస్వామి, ఎంఈవో శ్రీధర్‌లు తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బకాయిల కోసం ఎదురుచూపులు..

(5వ పేజీ తరువాయి)

సమయంలో కాంగ్రెస్ సర్కారు కంటి తుడుపు చర్యగా కొంత మొత్తం రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బకాయిల్లో 30 శాతం మేర ప్రభుత్వం విడుదల చేసింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కావడంతో ఓట్లు రాబట్టేందుకే ఆ మొత్తం విడుదల చేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మూసివేతకు గురవుతున్న కళాశాలలు..

జిల్లాలో ఒకప్పుడు 14 డిగ్రీ, 14 జూనియర్ కళాశాలలు ఉంటే... ప్రస్తుతం 5 చొప్పున మిగిలాయి. నిర్వహణ భారమై ప్రతియేటా కళాశాలలు మూసివేతకు గురవుతున్నాయి. దీనికి కారణం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడమే. ప్రభుత్వ కళాశాల్లో డేటా సైన్స్, ఫుడ్ సైన్స్, డైరీ సైన్స్, బీబీఏ తదితర కోర్సులు అందుబాటులో లేవు. ప్రైవేటులో మాత్రమే ఉన్నాయి. విద్యార్థులు కళాశాలకు రావాలంటే బస్సులు నడపక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. నిర్వహణ భారంతో కళాశాలలు ఎత్తివేస్తుండటంతో విద్యార్థులు ఆ విభాగాల్లోని విద్యకు దూరమవుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఒక్కొక్కటిగా కళాశాలలు మూసివేతకు గురై విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా, జిల్లా కేంద్రంలో ఓ జూనియర్ కళాశాలను యాజమాన్యం ఇటీవల మూసివేసింది. కళాశాల నిర్వహణకు అప్పులు చేయాల్సి రావడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాకపోవడంతో రాత్రికి రాత్రే కళాశాలను మూసి, ఎవరికీ కనిపించకుండా పోయాడు. దీంతో ఆయనకు అప్పులు ఇచ్చిన వారితోపాటు ఆ కళాశాలలో చదివిన విద్యార్థులూ నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

తాండూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని మండల ప్రత్యేకాధికారి అంజయ్య సూచించారు. గురువారం మండలంలోని నీలాయపల్లి గ్రామపంచాయతీలోని ఒడ్డెర కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట గదిని, సరుకుల నిల్వ గదిని పరిశీలించి తగు సూచనలు చేశారు. నాణ్యమైన నిత్యవసర సరుకులతోనే భోజనం తయారు చేయాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను, రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. అనంతర ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అనిల్‌కుమార్, ఉపాధ్యాయురాలు మంజు, అంగన్‌వాడీ టీచర్ ఉమా పాల్గొన్నారు.

చెరువుకట్టపై ఈత మొక్కలు

హాజీపూర్, జూలై24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దొనబండ గ్రామ శివారులోని చెరువుకట్టపై గురువారం ఈజీఎస్, అబ్కారీశాఖ ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటారు. డీఆర్‌డీవో కిషన్, ఎంపీడీవో ప్రసాద్, అబ్కారీ ఎస్ఐ మనీషా రాథోడ్, హెడ్‌కానిస్టేబుల్ లచ్చన్న, ఈజీఎస్ ఏపీవో మల్లయ్య, పాల్గొని దాదాపు వెయ్యి మొక్కలు నాటారు.

అడ్డా కూలీల సమస్యలు పరిష్కరించాలి

బెల్లంపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అడ్డా కూలీల భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం అసిస్టెంట్ లేబర్ అధికారికి ఎంసీపీఐయు జిల్లా సహాయ అదికారికి వెంకటేశ్ వినతిపత్రాన్ని అందించారు. లేబర్ కార్డుల వల్ల కూలీలకు ఎన్నో రకాల ఉపయోగాలు ఉన్నాయని అవగాహన లేక ఎంతో మంది నష్టపోతున్నారన్నారు. లేబర్‌కార్డుల వల్ల కలిగే ప్రయోజనాలను కూలీలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

డాక్టరేట్ పట్టా అందజేత

హాజీపూర్, జూలై24 (ఆంధ్రజ్యోతి): హాజీపూర్ మండలం గుడిపేట మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలుర పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నస్పూర్‌కు చెందిన వంగల సురేశ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు సురేశ్‌ను పలువురు అభినందించారు.

డీపీవో పర్యటన

మందమర్రిరూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అందు గులపేట గ్రామంలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు పర్యటించారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. ఇంటింటికీ తడి, పొడి చెత్తను వేరుగా సేకరించాలన్నారు. ఎంపీడీవో రాజేశ్వర్, ఏపీవో రజి యాసుల్తానా, కార్యదర్శి వీరేందర్, ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాలక్రైం, జూలై24 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల నగరపాలక మున్సిపాలిటి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.

గౌరవ అధ్యక్షులు దేవి సత్యం మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా కార్మికులకు రేయిన్‌కోట్స్ అందించాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ ప్రతి ఒక్కరికి రేయిన్‌కోటు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు.



ఆసిఫాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

వ్యాధుల భయం

వర్షాకాలంలో సీజనల్ జ్వరాలు

- డెంగీ, మలేరియా వ్యాపించే అవకాశం
- పరిసరాల పరిశుభ్రత పాటిస్తే మేలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

వైద్యుల సూచన

ఆసిఫాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం లో కలుషిత నీరుతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. జిల్లా ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. ఏటా వర్షాకాలం ప్రారంభంలో వ్యాధులు విస్తరించడం, ఏజెన్సీ మండలాలు ఉండ డంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, తిర్యాణి, బెజ్జూరు, చింతలమానెపల్లి గిరిజన ప్రాంతాల్లో ఏటా సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటాయి. మలేరియా, డయేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, తదితర సీజనల్ వ్యాధులో ఏటా జిల్లా వాసులు విలవిలలాడుతున్నారు. వ్యాధి తీవ్రత అధికమై అకాల మరణానికి గురైన సంఘటనలు లేక పోలేదు. కలుషిత నీరు, డ్రైనేజీ, పారిశుధ్య లోపం ప్రధాన కారణాలని అభిప్రాయ పడుతున్నారు.

● జిల్లాలో ఇదీ పరిస్థితి..

కుమరం భీం జిల్లాలోని 15 మండలాల్లో మొత్తం ఐదు సామాజిక ఆసుపత్రులు, రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 108 ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో 46 మంది వైద్యుల పోస్టులకు గానూ కేవలం 20 మంది విధులు నిర్వహి స్తున్నారు. 26 వైద్య పోస్టులు ఖాళీగా ఉన్నాయి, స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టులు, హెల్త్ సూపర్‌వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్‌ఎం ఇతర సిబ్బంది మొత్తం 481పోస్టులకు గాను 336 మంది పని చేస్తున్నారు. 148 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో జిల్లాలో వైద్య సిబ్బంది పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించలేక పోతున్నారు. మారుమూల అటవీ గ్రామాల్లో సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి నెలకొంటున్నాయి. దీనికి తోడు జిల్లాలో 151కి పైగా గిరిజన గూడాలు అత్యంత సమస్యాత్మక ప్రాంతాలుగా ఉన్నాయి. ఆ యా గ్రామాలకు కనీసం కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేక పోవడం, వర్షాకాలంలో వాగులు, వంకలు దాటుకుంటూ అక్కడి చేరుకోవడం వైద్య సిబ్బందికి సవాలుగా మారింది. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇలాంటి సమస్యాత్మక ప్రాంతాల్లో ముందే అత్యవసర మందులు, చికిత్స సామగ్రి అందుబాటులో ఉంచినట్లయితే కొంత మేరకు ఉపశమనం కలిగించే అవకాశం ఉందని చెబుతున్నారు.

● జాగ్రత్తలు పాటిస్తే..

సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రధానంగా పాటించాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో టైఫాయిడ్, మలేరియా, డయేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. వర్షం నీరు నిలువ ఉంటే దోమలు పెరగడానికి దోహద పడుతాయి. మురికి నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తాగు నీరు కలుషితం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో కాచి చల్లార్చిన నీరు తాగడం శ్రేయస్కరమని డాక్టర్‌లు చెబుతున్నారు. ఆ విధంగా ప్రజలు కనీస జాగ్రత్తలు పాటిస్తే కలుషిత నీటి నుంచి బయట పడతారు. అలాగే ఇళ్ల లో నీటి పాత్రలపై తప్పని సరిగా మూతలు ఉంచుకోవాలి. వీటితో పాటు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. నిలువ ఉంచిన పదార్థాలను తినకుండా ఉంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. వేడి పదార్థాలు తీసుకోవాలని, పిల్లలు, పెద్దలు వ్యక్తిగత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తే కొంత వరకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని వైద్యులు సూచిస్తున్నారు.

● సమస్యాత్మక ప్రాంతం..

ఉమ్మడి జిల్లాలోనే సమస్యాత్మక గిరిజన ప్రాంతంగా చెబుతున్న కుమరం భీం జిల్లాలో ఏటా వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రజలు రోగాల బారిన పడుతూ కొన్ని సందర్భాల్లో మృత్యువాత పడిన సంఘటనలు సైతం లేక పోలేదు. జిల్లాలో ఏటా డయేరియా (అతిసార), మలేరియా, టైయిపాడ్, చికున్‌గున్యా వంటి వ్యాధుల బారిన పడి గిరిజనులు అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, తిర్యా ణి, బెజ్జూరు, చింతలమానెపల్లి మండలాల్లోని గిరిజన ప్రాంతాల్లోనే అంటువ్యాధుల సమస్య అధికంగా ఉత్పన్నమవుతోంది. దీనికి తోడు ఇక్కడి నీటి వనరులు కూడా అంటువ్యాధులు ప్రబలేందుకు కారణమవుతున్నాయి.

గిరిజన గ్రామాల్లో ఇప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు లేక పోవడం వల్ల ప్రజలు వాగులు, వంకలపైనే ఆధార పడి తాగునీటి అవసరాలను తీర్చుకుంటున్నారు. జిల్లాలో రక్షిత మంచినీటి పథకాలు ఏర్పా టు చేసినా ఇందులో చాలా వరకు పథకాలు పని చేయక పోవడం లేదు. గిరిజన గ్రామాల్లో డ్రైనేజీ లేక పోవడంతో మురుగు నీరు ఇంటి ఆవరణలోనే నిలువ ఉండడం, దోమలు వృద్ధి చెందడంతో పాటు మరుగుదొడ్ల సౌకర్యం లేక పోవడం తదితర అంశా లు వ్యాధులు ప్రబలేందుకు ప్రధాన కారణాలవుతున్నాయి. గతంలో ఎక్కడెక్కడ మలేరియా, డయేరియా సంఘటనలు నమోదు అయ్యాయో పరిగణలోకి తీసుకుని ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఆరోగ్య సిబ్బం ది అందుబాటులో ఉంచి అవగాహన కల్పించడంతో పాటు అంటువ్యాధులను ప్రాథమిక దశలోనే నియంత్రించే చర్యలు చేపడితే సీజనల్ వ్యాధులతో చోటు చేసుకుంటున్న అనర్థాలను అడ్డుకునే అవకాశం ఉందని చెబుతున్నారు.

అప్రమత్తంగా ఆరోగ్యశాఖ..

- డాక్టర్ సీతారాం, డీఎంహెచ్‌వో



సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం వైద్య ఆరోగ్య శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉంది. ఎప్పటికప్పుడు సిబ్బందితో సమావేశాలను నిర్వహిస్తు సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికలను సిద్ధం చేశాం. ఏజెన్సీ ప్రాంతాల్లోని వైద్య సిబ్బందిని మరింత అప్రమత్తం చేశాం. గ్రామాల్లో మలేరియా సర్వే కొన సాగుతోంది. వార్షకాలంలో ఇబ్బందులు తలేత్తకుండా గర్భిణులు కాన్పుకు వారం రోజుల ముందే ఆసుపత్రు ల్లో అడ్మిట్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో సరిపడా మందులు అందు బాటులో ఉన్నాయి.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్యులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

లింగాపూర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వైదులతో మా ట్లాడారు. వైద్యులు, సిబ్బంది స్థానికంగా ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు మందుల కొరత లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో చేయించుకేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంత రం మండల కేంద్రంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఏఈలకు సూచించారు. వర్షాలు బాగా కురుస్తున్న నేపథ్యంలో వనమహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. విద్యాలయంలో సమస్యలను ఆడగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యామైన భోజనం అందించాలని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఆయన వెంట డీఎల్‌పీవో ఉమర్‌హుస్సేన్, ఎంపీడీవో రామచందర్, ఎంపీవో రజనికాంత్, హౌసింగ్ ఏఈ శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్, ఎంఈవో శ్రీనివాస్, కేజీబీవీ ప్రత్యేకాధికారిణి ప్రసన్నభారతి తదితరులు ఉన్నారు.

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలి



కాలినడకన చీలపల్లికి వెళ్తున్న వైద్య సిబ్బంది

సిర్పూర్(టి), జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఇంటి సరసరాలతో పాటు వంట సామగ్రి శుభ్రంగా ఉంచుకోవాలని మెడికల్ ఎంఎల్‌హెచ్‌పీ శరణ్య అన్నారు. సిర్పూర్(టి) మండలంలోని చీలపల్లి గ్రామంలో గురువారం వర్షంను సైతం లెక్క చేయకుండా కాలినడకన వెళ్లి వైద్య శిబిరం నిర్వహించారు. వర్షకాలంలో నీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని, వేడి భోజనం తినాలని, వంట పాత్రలపై ఈగలు వాలకుండా మూతలు పెట్టాలన్నారు. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం శ్యామల, హెల్త్ అసిస్టెంట్ లాల్‌సింగ్, ఆశా వర్కర్లు సుజాత, చిన్నుబాయి, కార్యదర్శి సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సిర్పూర్(టి), జూలై 24(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. పెన్‌గంగా పరిసరాల పరిస్థితులపై తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో సత్యనారాయణ, బీజేపీ నాయకులు లావణ్య, సత్యనారాయణ, శంకర్, సాయి, అశోక్, నానయ్య, ప్రశాంత్, ఉన్నారు.

అవగాహన లేకుండా ఆరోపణలు సరికాదు

కాగజ్‌నగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎంపీ సోయం బాపురావు, డీసీసీ అధ్యక్షుడువిశ్వప్రసాద్ అవగాహన లేకుండా తనపై చేసిన ఆరోపణలు సరికాదని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. స్థానికంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవో 49 అమలు జరిగితే ఎమ్మెల్సీ దండే విఠల్ తన పదవికి రాజీనామా చేస్తామనడం వారి డొల్లతనాన్ని బయటపెడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

శ్రమదానంతో రోడ్డుకు మరమ్మతులు



శ్రమదానంతో రోడ్డు మరమ్మతులు చేస్తున్న యువకులు

పెంచికలపేట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లోడ్‌పల్లి-కొండపల్లి గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై యువకులు శ్రమదానంతో మరమ్మతులు చేశారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి' జిల్లా అనుబంధంలో గుంతల దారి.. ఇబ్బందిగా మారి అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన కొండపల్లి గ్రామ యువకులు శ్రమదానంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.

నిబంధనలు పాటించాలి

కాగజ్‌నగర్ టౌన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పెంపుడు జంతువుల వ్యాపారులు నిబంధనలు పాటించాలని పశువైద్యాధికారి డాక్టర్ పరిమళ అన్నారు. కాగజ్‌నగర్‌లోని పెంపుడు జంతువుల దుకాణాలను పశువైద్యాధికారి డాక్టర్ పరిమళ గురువారం తనిఖీ చేశారు. అనుమతులు లేని పెట్‌షాపులకు నోటీసు లు జారీ చేశారు. తనిఖీల్లో కాగజ్‌నగర్ మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పె క్టర్ శంకర్, కానిస్టేబుల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై వ్యక్తిగత ఆరోపణలు సరికాదు

జైనూర్, జూలై 24: (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఉట్నూరులో కొంత మంది నాయకులు అధికార పార్టీ నాయకుల అండదండలతో ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై చేసిన వ్యక్తిగత ఆరోపణలు సరికాదని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంతీయాజ్ లాల, సహకార చైర్మన్ కొడప హన్నుపటేల్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో ఖాళీలను భర్తీ చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి కోరారు. స్థానికంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేజీబీవీ విద్యాలయాల్లో దంపతులు(స్పౌజ్), పరస్పర (మ్యూచువల్) బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలని ఈ నెల 26లోగా ఎస్పీడీ కార్యాలయాలనికి పంపాలని ఆదేశిస్తూ సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని, దీన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.

పీవీటీజీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి



వీసీలో పాల్గొన్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అధికారులు

ఆసిఫాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యో తి): ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం కింద పీవీటీజీ(వెనుకబడిన గిరిజన తెగలు)ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల కార్యదర్శి విభూనాయర్ అన్నారు. ప్రధానమంత్రి జన్‌మన్ పథకం, ఆదీక్మయోగి పథకం అమలుపై గురువారం న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్‌తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదీకర్మయోగి పథకంపై గిరిజనుల్లో విస్తృత ప్రచారం నిర్వహిం చాలని చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు గ్రామైక్య సంఘ సభ్యులు, కుల సంఘాల పెద్దలు, స్వచ్ఛంద సంస్థలతో ఆదివాసీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం కింద పీవీటీజీ గ్రామాలలో సేవలు కల్పించాలని సూచించారు. జిల్లా కేంద్రలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం కింద పీవీటీజీ గ్రామాలలో 23 కమ్యూనిటీ మల్టీపర్పస్ సెంటర్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామని, పీవీటీజీల కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పీవీటీజీ గిరిజన గ్రామాలలో 8 రహదారుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, నాలుగు వసతి గృహాల పనులు కొనసాగుతున్నాయని, ప్రతి ఇంటికి సిద్ధమైన తాగునీరు. విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. పది మొబైల్ యూనిట్ల ద్వారా వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. 33 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పీవీటీజీ గ్రామంలో మొబైల్ సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తె లిపారు. కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, సంక్షేమాధికారి భాస్కర్, డీఎంఅండ్‌హెచ్‌ఓ సీతారాం, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషారావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

● సంక్షిప్తం..

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఆడె ప్రకాష్‌ను నియమించారు.

కాగజ్‌నగర్ టౌన్, (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో వాసాల ప్రభాకర్ తెలిపారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తనిఖీ చేశారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): దస్నాపూర్‌లో ఎంపీ నిధులతో మంజూరైన ఎల్‌ఈడీ లైట్లను బీజేపీ సీనియర్ నాయకుడు నాగేశ్వర్‌రావు ప్రారంభించారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): ఖమానకు చెందిన నాగోసే ఇస్తారి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు అందజేశారు.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): కేజీబీవీ, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఎస్సై నరేష్ షీటీం సేవలను వివరించారు.

పదోన్నతి ద్వారానే పోలీసులకు గుర్తింపు



ఎస్పీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న పదోన్నతి పొందిన తులసీరాం

ఆసిఫాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పదోన్నతి ద్వారానే పోలీకులకు గుర్తింపు, ఉత్సాహం లభిస్తుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పదోన్నతులు పొందిన వారికి గురువారం పదోన్నతి చిహ్నం బహుకరించి అలంకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పని తీరు కనబర్చి మరిన్ని పదన్నతులు పొందాలన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమ శిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకాన్ని గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని అన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి క్రమ శిక్షణతో విధులు నిర్వహించారో అదే విధంగా మిగితా సర్వీసు పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలన్నారు. పదోన్నతులు పొందిన వారికి లింగాపూర్ ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తులసీరాం ఎస్సైగా, ఆసిఫాబాద్ హెడ్‌క్వార్టర్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జాఫరుద్దీన్ ఆర్ఎస్సైగా, రెబ్బెన పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ రాములు ఏఎస్సైగా పదోన్నతులు పొందారు

కల్లెగాం జలపాతం పరవళ్లు



జాలువారుతున్న కల్లెగాం జలపాతం

కెరమెరి, జూలై 24 (ఆం ధ్రజ్యోతి): కెరమెరి మండ లంలోని కల్లెగాం గ్రామ సమీపంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న జలపాతం పరవళ్లు తొక్కు తోంది. చుట్టు దట్టమైన అటవీ ప్రాంతం ఎత్తైన కొండల మధ్యలో నుంచి కిందికి జాలువారుతున్న నీరు ఈ ప్రాంతంలో సందర్శకులకు కనువిందు చేస్తోంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలపాతం నుంచి తెల్లని నీరు జారు వారు తుండడంతో సందర్శకుల తాకిడి పెరిగింది.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కెరమెరిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్/కెరమెరి/బెజ్జూరు/వాంకిడి/రెబ్బెన//సిర్పూర్(యు)/సిర్పూర్(టి)/ జూలై 24 (ఆంధ్రజ్యో తి): బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం జిల్లా వ్యాప్తంఘనంగా నిర్వహించారు. పాలువురు నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు సాయినాథ్, పోచయ్య, రవీందర్, అన్సర్, జీవన్, మహేష్, భీమేష్, గోపాల్, శ్రీనివాస్, కిష్టయ్య, కుమార్, చందు, ఆశన్న, వినేష్, ప్రేంకుమార్, నిసార్, మనీష్, ప్రవీణ్, సూర్యపర్థిన్, శ్రీకాంత్, ఆకాష్, లక్ష్మణ్ మాజీ ఎంపీపీ కలాం, మోతిరాం, ధృపతాబాయి, మాజీ ఎంపీపీ తోడసం భాగ్యలక్ష్మి, వీటీడీఏ చైర్మన్ కుమ్రం భీమ్‌రావు, సహకార సంఘం చైర్మన్ కేంద్రే శివాజీ డాక్టర్ జోగేందర్, హెడ్ నర్సు షబానాబేగం, నాయకులు షేక్‌చాంద్ హర్షద్ హుస్సేన్, సారయ్య, ఖజామొయినుద్దీన్, నందయ్య, వసంత్, బక్కయ్య, అబ్బాస్, బాబు రావు, అజయ్‌కుమార్, పెంటయ్య, తుకారాం, వినోద్, అశుతోష్, రాకేష్, సంతోష్, రఘు తది తరులు పాల్గొన్నారు.